










# కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష



మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడిగా సింగం రాజ్ పటేల్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, చిత్రంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, సునితా బాల్ రాజ్, కామేశ్ రెడ్డి



మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌సీఐ రోడ్డులో సమస్యలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జూన్ 30 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడిగా నంది హిల్స్‌కు చెందిన సింగం రాజ్ పటేల్‌ను నియమించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సింగం రాజ్ పటేల్‌కు నియామక పత్రం అందజేశారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునిత బాల్‌రాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి బూత్‌ల స్థాయి వరకు బలోపేతం చేయడానికి రాష్ట్ర నాయకత్వం దృష్టి సారించిందన్నారు. ప్రణాళిక బద్ధంగా పనిచేయడం ఒక్క కేసీఆర్‌కే సాధ్యం అవుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. తిరిగి ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జమాల్పూర్ సునితను అధ్యక్షురాలిగా నియమించిన తర్వాత పార్టీ బలోపేతం అవుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తం బీఆర్ఎస్ నూతన కమిటీలను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ ఆదేశాను సారం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్య క్రమంలో మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షురాలు జమాల్పూర్ సునితా బాల్‌రాజ్, బీఆర్ఎస్ ఎస్టీసెల్ అధ్యక్షులు హనుమాన్ నాయక్, డివిజన్ అధ్యక్షులు నర్సింహారెడ్డి,సిద్దప్ప , యాదిరెడ్డి, సూర్య నారాయణ, రంగారావు, శ్రీశైలం ఉన్నారు.

## మురుగు పరుగులు పెడుతున్నది

బడంగ్‌పేట, జూన్30 : మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన రహదారులపై మురుగు పరుగులు పెడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి మండి పడ్డారు. నిత్యం లక్షల సంఖ్యలో వాహనాలు పోతుంటాయి. ప్రతిరోజు ప్రధాన రహదారులపై గుంతలకు మరమ్మతులు చేయించాలని చెప్తున్నా.. ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌సీఐ రోడ్డులో ఎమ్మెల్యే కాన్వాయి పోతున్న సందర్భంలో రోడ్డుపై డ్రైనేజీ పొంగి పొర్లుతున్న విషయాన్ని ఎమ్మెల్యే గమనించారు. వెంటనే మీర్‌పేట డీఈ వెంకన్నకు ఫోన్ చేశారు.

## హలో డీఈ గారు.. ఎక్కడున్నారు?

మీర్‌పేట డీఈ వెంకన్నకు ఫోన్ చేసి రోడ్లపై డ్రైనేజీ రోజుల తరబడి పొంగి పొర్లుతుంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. ప్రధాన రహదారిపై ఇలా ఉంటే కాలనీల్లో సమస్యలను ఎలా పరిష్కరిస్తారని అడిగారు. మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయమని చెప్పాను.. ఎందుకు వేయడం లేదన్నారు. ఇలాంటి సమస్యలు తన దృష్టికి రావద్దు అన్ని హెచ్చరించారు.










# పనామా చౌరస్తాలో.. మట్టి బ్రిడ్జి నిర్మాణం వద్దు



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి

వనస్థలిపురం, జూన్ 30 : జాతీయ రహదారిపై మట్టి బ్రిడ్జి నిర్మాణం చేపట్టవద్దని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, సామ తిరుమల రెడ్డి, జి.వి.సాగర్‌రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనస్థలిపురంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పనామా చౌరస్తా వద్ద మట్టి బ్రిడ్జి నిర్మాణంతో అవస్థలు తప్పవన్నారు. అధికారులతో మాట్లాడితే చింతలకుంట సమీపంలో ప్రారంభమై సుష్మా చౌరస్తాకు ముందు ఈ బ్రిడ్జి ముగుస్తుందని తెలిపారన్నారు. బ్రిడ్జి మొత్తం మట్టితో నింపి పనామా చౌరస్తాలో మాత్రం 4 పిల్లర్లు నిర్మించి వదిలేస్తున్నట్లు తెలిపారన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలోని ఫ్లైఓవర్లు, రహదారులు జీహెచ్ఎంసీనే చూసుకుంటుందని, నేషనల్ హైవే అథారిటీ జీహెచ్ఎంసీ బయట చూసుకోవాలని కోరారు. ప్రస్తుతం పనామా చౌరస్తాలో బ్రిడ్జి అవసరం లేదన్నారు. రహదారిని విస్తరిస్తే సరిపోతుందని, ఒకవేళ నిర్మించాలనుకుంటే ఫ్లైఓవర్‌ను నిర్మించి పిల్లర్లతో ఏర్పాటు చేయాలన్నారు. మట్టితో నిర్మిసే వనస్థలిపురం వైపు వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడతారన్నారు. వనస్థలిపురానికి ఏటా 10 శాతం ట్రాఫిక్ పెరుగుతుందని, ఈ బ్రిడ్జివల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుందని అన్నారు. వెంటనే బ్రిడ్జి పనులు నిలిపివేసి ఉన్నతాధికారులు మరోసారి రివ్యూ చేయాలని కోరారు. లేని పక్షంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని, ఆ తర్వాత ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.




## వీధుల్లో .. చెత్తవేస్తే చర్యలు



చెత్త రిక్షాల్లో కాకుండా వీధుల వెంట వేస్తే చర్యలు తప్పవని జీహెచ్ఎంసీ ఫ్లోర్‌లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మసీద్ గల్లీ, కాలనీల్లో శానిటేషన్, మన్‌సూన్, వాటర్ వర్క్ సిబ్బందితో కలిసి కార్పొరేటర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో శానిటేషన్ విభాగం డీఈ వెంకటేశం, సూపర్‌వైజర్లు సంజీవ్, యాదగిరి, సత్యనారాయణ, రాజు, ఉపేందర్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పలుసం శ్రీధర్‌గౌడ్, నాయకులు జైపాల్‌రెడ్డి, భాను, గోపి, రబ్బాని, షఫీ, జీవన్‌రెడ్డి, రామ్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, తరుణ్, రోహిత్, నరేశ్ పాల్గొన్నారు.

- చంపాపేట

## సమస్యల పరిష్కారంలో ముందుంటా




ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో ముందుంటామని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. రాజీవ్‌గాంధీ నగర్ ఫేజ్ – 2 లోని కమ్యూనిటీ హాల్‌కు సొంత నిధులతో తాగునీటి కనెక్షన్ ఇప్పించిన పవన్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు స్వామి, దుర్గేశ్, కిషన్, రాజు, లడ్డు, నాగరాజు, సత్యం, మారమ్మ, లక్ష్మి, చిన్న పాల్గొన్నారు.

- ఎల్బీనగర్



### కరణ్‌బాగ్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

సైదాబాద్, జూన్ 30 : కరణ్‌బాగ్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎనుకున్నారు. 30 ఏండ్ల తర్వాత ఎన్నికలు జరుగగా.. అధ్యక్షుడిగా శ్రీకారం శ్రీనివాస్ మాల్యాద్రి, ఉపాధ్యక్షుడిగా రాజ నర్సింహ రెడ్డి, జనరల్ సెక్రటరీగా గడ్డం సుదర్శన్, కోశాధికారిగా వి. శ్రీకాంతరెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఆర్. భరత్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సి.కృష్ణ, కె.వసంతరావు, జి.శరత్‌కుమార్, జి. రవిచంద్ర, విజయ్‌కుమార్ గుప్తా, ఎన్. వేణుగోపాల్ రావు, కార్యవర్గ వర్గ సభ్యులుగా బి. శ్రీహరి, జమీల్, సి.విజేత, ఆర్.మాలతమ్మ, పి.లక్ష్మికుమారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కందుకూరు, జూన్ 30 : జూలై 1 సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సరిత తెలిపారు. మండల పరిషత్ సమావేశపు హాల్‌లో ఉదయం 11 గంటలకు ఎంపీపీ మంద జ్యోతిపాండు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నాగోల్ సీఐగా సుధీర్‌కృష్ణ



మన్సూరాబాద్, జూన్ 30 : నాగోల్ పీఎస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఆదివారం ఎస్. సుధీర్‌కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. 2009వ బ్యాచ్‌కు చెందిన సుధీర్‌కృష్ణ బాలాపూర్, కీసర పోలీస్‌స్టేషన్లలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, భువనగిరి టౌన్ ఎస్‌హెచ్‌ఓగా పని చేసిన ఆయన కొన్ని రోజులుగా పహాడీషరీఫ్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. పహాడీషరీఫ్ నుంచి నాగోల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## మధుయాష్కీ పీసీసీ అధ్యక్షుడు కావాలని..



ఖిల్లా మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న వజీర్ ప్రకాశ్‌గౌడ్

ఎల్బీనగర్, జూన్ 30 : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ నియమితులు కావాలని కాంగ్రెస్ నాయకులు ఎల్బీనగర్‌లోని ఖిల్లా మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. పీసీసీ ప్రచార కమిటీ కో – కన్వీనర్ వజీర్ ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పూజలు చేసి మధుయాష్కీ గౌడ్ పీసీసీ అధ్యక్షుడు కావాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో అంతటి శ్రీనివాస్ గౌడ్, కొమ్ము బాబు, యాదగిరి, మిట్టు రాజు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించాలి



ఓనస్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఓనస్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు, డాక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి

సైదాబాద్, జూన్ 30 : గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించటమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని చంపాపేటలోని ఓనస్ రోబోటిక్, కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక కార్డియాలజీ విభాగం ఏర్పాటు చేశారు. ఆదివారం డాక్టర్ చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్డియాలజీ విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బాలరాజునాయుడు కార్డియాలజీ విభాగాన్ని అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పరంగా సహకారం అందించటానికి సిద్ధంగా ఉంటానన్నారు. తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ ఎన్. ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు జాఫర్ హెస్సేన్ మెరాజ్, అహ్మద్ బలాల, డాక్టర్ వంశీ కృష్ణ, ఓనస్ రోబోటిక్, కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ లక్కిరెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ రవికిరణ్ మాట్లాడుతూ.. అడ్వాన్స్‌డ్ కార్డియా టెక్నాలజీతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీతో అత్యాధునిక వైద్య సేవలను అందించే కార్డియాలజీ విభాగాన్ని ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

## పార్టీ మారే వారికి బుద్ధి చెప్పాలి



కందుకూరు, జూన్ 30 : పార్టీలు మారే వారికి బుద్ధి చెప్పాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నర్సింహ తెలిపారు. కందుకూరులో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులు, తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారన్నారు. ఎవ్వరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, మళ్లీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. ఇలాంటి సమయంలో తామంతా అండగా ఉంటామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలను నమ్మి ప్రజలు మోసపోయారని, ఇప్పుడు బాధపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు దించడం ఎంతో దూరం లేదన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి




ప్రతిఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని బీఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం హరిహరపురం కాలనీలో ఉచిత నేత్ర శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అన్ని అవయవాల్లో కండ్లు ముఖ్యమైనవని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు హనుమంతరెడ్డి, త్రిశక్తి దేవస్థానం చైర్మన్ విజయ భాస్కర్, శంకర్‌గౌడ్, స్వతంత్ర్య రెడ్డి, రాములు, బొమ్మ రఘురాం పాల్గొన్నారు.

- వనస్థలిపురం

## క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్




పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీనివాసపురం కాలనీలోని నాగార్జున మాంటిస్సోరి, ఐఐటీ ఒలంపియాడ్ స్కూల్‌లో ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. గతేడాది ఎస్సెస్సీలో 50 మంది విద్యార్థులు పదికి 10 పాయింట్లు సాధించారన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్‌రెడ్డి, సీఏవో శేషారావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- వనస్థలిపురం

